బీసీ నాయకుడిగా బీసీలకు అన్యాయం చేస్తవా?

- దమ్ముంటే పదవికి రాజీనామా చేసి పార్టీలోకి రా
- ఇక్కడ కొండా మురళి, సురేఖ పరిపాలన
- ఎమ్మెల్సీ సారయ్యపై మాజీ ఎమ్మెల్సీ ఫైర్

పోచమ్మమైదాన్, ఆగస్టు 22: మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు గురువారం ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యపై తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు. బీసీ నాయకుడిగా ఉంటూ.. బీసీలకు అన్యాయం చేస్తావా? దమ్ముంటే పదవికి రాజీనామా చేసి పార్టీలోకి రావాలన్నారు. వరంగల్ పోచమ్మమైదాన్‌లోని పోచమ్మ దేవాలయానికి వెళ్లే దారిలో ఉన్న వీధి వ్యాపారుల డబ్బాలను కార్పొరేషన్ సిబ్బంది రెండు రోజుల క్రితం కూల్చేశారు. గురువారం ఈ ప్రాంతాన్ని మాజీ ఎమ్మెల్సీ మురళి సందర్శించారు. బాధితులకు ధైర్యం చెప్పి, నష్టపోయిన పద కొండు మందికి రూ.3వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. ఈ సమయంలో సారయ్యపై ఘాటుగా విమర్శించారు. బీసీలు డబ్బాలు వేసుకుంటే చూడలేక తొలగించడం ఏమిటని ప్రశ్నించారు. 'డబ్బాలు మెయిన్ రోడ్డులో కూడా వేసుకోలేదు.. పక్క గల్లీలో వేసుకున్నారని తెలియదా? వారికి అన్యాయం చేయడం సమంజసం కాదు. మీకు పోచమ్మపై భక్తి ఉంటే నాలాగా ప్రత్యేకంగా దేవాలయం కట్టించుకో, అప్పుడు ప్రజల్లో నీకు మద్దతు వస్తది. ఇష్టమున్నట్లు చేయించి, వారిని రోడ్డుపాలు చేస్తావా? తమాషా అనుకుంటున్నారా? ఆయన దొరనా? వతందార్లం మేము. మేమే పనిచేయించుకుంటలేం. ఇక్కడ కొండా మురళీ, కొండా సురేఖ పరిపాలన ఉంది. ఆయన నిన్న, మొన్న వచ్చిండు. సిగ్గూ, లజ్జ ఉంటే రాజీనామా చేయాలి. రాజీనామా చేసి గెలవాలే. నేను నామినేటెడ్ పోస్టు వద్దన్నా, జనంలో ఉండే పోస్టుకావాలని రేవంతన్నను అడిగాను' అన్నారు. 'వేరే పార్టీ నుంచి వచ్చిన నీవు ఆ పార్టీకి రాజీనామా చేయాలి. మనం బీసీలం, ఆత్మగౌరవం ఉంది. నామినేటెడ్ పోస్టు తీసుకుని వచ్చి, ఇక్కడున్న కాంగ్రెస్లోళ్లను, బీసీలను ఇబ్బంది పెడితే ఊరుకునేది లేదు. అధిష్టానం దృష్టికి తీసుకుకెళ్తా. ఇక్కడ కొండా మురళీ, కొండా సురేఖ ఉన్నారు. కార్పొరేటర్ కుమారస్వామి ఉన్నారు. గుర్తింపు కోసం ఏదో చేస్తే బాగుండదు. ఆత్మపరిశీలన చేసుకోవాలి'అంటూ హెచ్చరించారు.

28న గవర్నర్ జిల్లా పర్యటన

ఖిలావరంగల్, ఆగస్టు 22: ఈనెల 28న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ జిల్లా పర్యటన ఉన్నందున పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ డాక్టర్ సత్యశారద అధికారులను ఆదేశించారు. గురువారం వరంగల్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ గవర్నర్ హనుమకొండ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వరంగల్ జిల్లాకు చెందిన ప్రముఖ రచయితలు, కళాకారులు వివిధ జాతీయ, రాష్ట్ర స్థాయి అవార్డు గ్రహీతలతో చర్చిస్తారని తెలిపారు. వరంగల్, హనుమకొండ జిల్లాల్లోని ఖిలావరంగల్, వేయిస్తంభాల గుడి, భద్రకాళి దేవాలయం, పద్మాక్షి ఆలయం ఇతర ప్రముఖ ప్రదేశాలను సందర్శిస్తారని వివరించారు. జిల్లా అధికారులకు కేటాయించిన విధులను నిబద్ధతతో నిర్వర్తించాలన్నారు. పోలీసుశాఖ బందోబస్తు చేయాలన్నారు. అదనపు కలెక్టర్ జీ సంధ్యారాణి, కేంద్ర పురావస్తుశాఖ సీఏ మల్లేశం, ఏసీ సునీత పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ వయోవృద్ధుల దినోత్సవం

చెన్నారావుపేట, ఆగస్టు 22: మండల కేంద్రంలోని సిద్ధార్థ గురుకుల పాఠశాలలో గురువారం సీనియర్ సిటిజన్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ వయో వృద్ధుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని వయో వృద్ధురాలు అంద్ర లక్ష్మమ్మను ఘనంగా సన్మానించారు. సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది విజయ-గోపాల్‌రెడ్డి, ఈగ సత్యనారాయణ, ములుక సాంబయ్య, వరంగంటి కుమారస్వామి, నర్సింహాచారి, కొమ్మాలు, మల్లయ్య, నారాయణరెడ్డి, సాంబయ్య, సమ్మిరెడ్డి పాల్గొన్నారు.

వృద్ధురాలిని సన్మానిస్తున్న పెద్దలు

తుది ఓటర్ల జాబితాలో జాగ్రత్తలు పాటించాలి

రాయపర్తి, ఆగస్టు 22: తుది ఓటర్ల జాబితా రూపకల్పనలో బూత్ స్థాయి అధికారులు జాగ్రత్తలు పాటించాలని తహసీల్దార్ ముల్కనూరి శ్రీనివాస్ అన్నారు. గురువారం స్థానిక జడ్పీ పాఠశాల ఆవరణలో బూత్ స్థాయి అధికారులకు స్పెషల్ సమ్మరి రివిజన్-డోర్ టూ డోర్ ఎలక్షన్ సర్వేపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ నూతన ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపుపై క్షేత్ర స్థాయిలో సమగ్ర విచారణలు జరపాలన్నారు. మాస్టర్ ట్రైనర్ మనోజ్‌కుమార్, అదనపు గిర్దావర్ సంధ్యారాణి, మ హ్మద్ అంకూస్, శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులు అధైర్యపడొద్దు

ఖానాపురం, ఆగస్టు 22: విద్యార్థులు అధైర్యపడొద్దని టెలీమానస్ శిక్షకుడు, సైక్రియాటిస్ట్ డాక్టర్ భరత్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం మానసిక శిక్షణ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఏ పనినైనా ఎంచుకుంటే ధైర్యంగా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలన్నారు. సమస్యలు ఏర్పడితే తల్లిదండ్రులకు తెలియజేసి పరిష్కరించుకోవాలన్నారు. ప్రిన్సిపాల్ సదానందం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి సదానందం, అధ్యాపకులు విజయ్‌కుమార్, రవికుమార్, శోభ, రమాదేవి, రాజేశ్, తిరుపతమ్మ, కృష్ణమూర్తి, సంతోశ్ పాల్గొన్నారు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

VEHICLES FOR SALE

★TS03UD5115THIRUPATHI MAHINDRAYUVO TECH+ 405 DIGOLLENA 2023 Auction Date: 24-08-2024, Venue: Shriram Automall India Ltd, Punnel Cross Road Bollikunta, Warangal Cont: Shriram Finance Limited, H.No :15-1-237, 2nd Floor Opp: L.B. College, Mulugu Road, Cell: 9849981545, 9177772966.
NTW-14482

PLOT FOR SALE

★హైదరాబాద్‌లో ఫోర్త్ సిటీగా మహేశ్వరం, కందుకూరు, ముచ్చర్లలో ప్లాట్లు, విల్లాలు, ఇండ్లు అమ్మబడును. న్యూయార్క్, సింగపూర్‌లా శ్రీశైలం హైవే... Cont: 8008091512.
NT-332632

TO-LET

★3 Bed Room Flat in GMR Brindavan, Waddepally, 5th Floor and Car Parking available for Rent. Contact Ph: 9849123115.
NT-331671

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-325792-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

వరంగల్ పోస్టాఫీస్ సెంటర్‌లో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే నరేందర్

దుగ్గొండి : గిర్నిబావిలో ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

గీసుగొండ : ఊకల్ క్రాస్‌రోడ్డులో ధర్నాలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

భగ్గుమన్న బీఆర్ఎస్ శ్రేణులు

- రైతు రుణమాఫీలో షరతులపై ఆగ్రహం
- రైతులందరికీ మాఫీ చేయాలని డిమాండ్
- జిల్లాలోని మండల కేంద్రాల్లో ధర్నాలు, రాస్తారోకోలు
- తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలతో అభిషేకాలు

రాయపర్తి : తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

వరంగల్ చౌరస్తా, ఆగస్టు 22: కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు భగ్గమన్నాయి. రుణమాఫీపై కాంగ్రెస్ రైతులను మోసం చేసిందని ఆగ్రహించాయి. బీఆర్ఎస్ పార్టీ అధిష్ఠానం పిలుపు మేరకు గురువారం రైతులతో కలిసి జిల్లాలోని పార్టీ శ్రేణులు ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించారు. తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ వరంగల్ పోస్టాఫీస్ సెంటర్‌లో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలతో అభిషేకం చేశారు. రోడ్డుపై బైఠాయించి కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రైతు ప్రభుత్వం కాకుండా రాబందుల ప్రభుత్వం నడుస్తోందన్నారు. రూ.40వేల కోట్ల రైతు రుణమాఫీ చేస్తామని ఎన్నికల్లో ప్రచారం చేసిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక, రూ.17వేల 900 కోట్లు మాత్రమే రైతు రుణాలుగా చూపి, కేవలం రూ.7500 కోట్లు విడుదల చేసి చేతులు దులుపుకుందన్నారు. షరతులు లేకుండా రూ.2లక్షల వరకు ఏకకాలంలో రుణమాఫీ కోసం రైతులకు అండగా పోరాటాలు చేస్తామన్నారు. బీఆర్ఎస్ కార్పొరేటర్లు మరుపల్ల రవి, సిద్దం రాజు, దిడ్డి కుమారస్వామి, పలువురు మాజీ కార్పొరేటర్లు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

ఊకల్ సొసైటీ ఎదుట ధర్నా

గీసుగొండ: బీఆర్ఎస్ పిలుపు మేరకు పార్టీ శ్రేణులు మండలంలోని ఊకల్ రైతు సహకార సంఘం ఎదుట ధర్నా నిర్వహించారు. పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పాల్గొని తెలంగాణ తల్లి విగ్రహానికి రైతులతో కలిసి పాలతో అభిషేకం చేశారు. ధర్నాలో ఆయన మాట్లాడుతూ రూ.2లక్షల వరకు రుణమాఫీ అయిపోయిందని సీఎం రేవంత్‌రెడ్డి రైతులను మోసం చేస్తున్నాడని, ఇలాంటి బ్రోకర్ మాటలు బంద్ చేయాలని విమర్శించారు. అనేక కొర్రీలు పెడుతూ రుణమాఫీని ఎగ్గొట్టేందుకు యత్నిస్తున్నారని తెలిపారు. సీఎం స్థాయిలో రేవంత్‌రెడ్డి తన మాట తీరు మార్చుకోవాలని హితవు పలికారు. కేసీఆర్ ప్రభుత్వం పెట్టుబడి సాయం, పంట ఉత్పత్తులకు గిట్టుబాటు ధరతో రైతులను ఆదుకుందని పేర్కొన్నారు. గీసుకొండ మండలంలో రుణమాఫీ కాని రైతులు 50శాతం మంది ఉన్నారని, వారందరికీ స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి షరతులు లేకుండా రుణమాఫీ చేయించాలన్నారు. ఆయనకు దమ్మూ ధైర్యం ఉంటే రుణమాఫీ కాని రైతుల పక్షాన ధర్నా చేయాలని, పార్టీలకతీతంగా తాము పాల్గొంటామన్నారు. ధర్నాకు రైతులు, నాయకులు రాకుండా పోలీసులు ఫోన్లు చేసి కేసులు పెడతామంటున్నారని, పోలీసుల బెదిరింపులకు భయపడేది లేదన్నారు. ఎన్నికల హామీలను అమలు చేయకుంటే మరిన్ని ఉద్యమాలకు శ్రీకారం చుడతామన్నారు. మాజీ జడ్పీటీసీ పోలీస్ ధర్మారావు, మాజీ సర్పంచ్‌లు బోడకుంట్ల ప్రకాశ్, అంకతి నాగేశ్వర్‌రావు, పూండ్రు జైపాల్‌రెడ్డి, రాజు, మండల యూత్ అధ్యక్షుడు శ్రీకాంత్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చింతం సదానందం, నాయకులు పసుల రాజేందర్, శివకుమార్, వీరాటి రవీందర్‌రెడ్డి, నాగయ్య, గుర్రం రఘు, చిన్న, రఘుపతిరెడ్డి, ధనుంజయ, చంద్రమౌళి, రమేశ్, రాజేశ్వర్‌రావు, యుగేందర్, రమేశ్, రాజు, బాలరాజు, వీరన్న పాల్గొన్నారు.

నర్సంపేటలో..

నర్సంపేట: నర్సంపేటలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నిరసన తెలిపారు. తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేసి, పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, బీఆర్ఎస్ నాయకుడు డాక్టర్ లెక్కల విద్యాసాగర్‌రెడ్డి మాట్లాడారు. ప్రజలు రేవంత్ రెడ్డి మాటలను నమ్మి మోసపోయారని అన్నారు. రైతు రుణమాఫీపై లేనిపోని నిబంధనలు పెట్టి అనేక మంది రైతులకు రుణమాఫీ కాకుండా చేస్తున్నారని తెలిపారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం ఏ నిబంధనలు లేకుండా రుణమాఫీ చేసిందని చెప్పారు. రైతులందరికీ పూర్తి స్థాయిలో రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నాయకులు కార్యదర్శి వేణుముద్దల శ్రీధర్‌రెడ్డి, శివరాత్రి స్వామి, గోనె యువరాజు, మండల శ్రీనివాస్, ఎండీపాషా, దేవోజు తిరుమల, గందె రజిత, రామసహాయం శ్రీదేవి, ఈర్ల నర్సింహారాములు, కొమ్ముల కర్ణాకర్, కొల్లూరి లక్ష్మీనారాయణ, వాసం కరుణ, బీరంనాగిరెడ్డి, పైసా ప్రవీణ్, బాబు, ఆబోతు రాజు, రాయరాకుల సారంగం, రావుల సతీష్, పెరుమాండ్ల రవి, పెరుమాండ్ల ప్రభాకర్‌రెడ్డి, మేడిద శ్రీనివాస్, తోట సుదర్శన్, తడిగొప్పుల రణదీశ్, నల్ల రవీందర్ పాల్గొన్నారు.

తహసీల్దార్ ఆఫీస్ ఎదుట ధర్నా

నర్సంపేట రూరల్: నర్సంపేట తహసీల్దార్ కార్యాలయం ముందు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. బీఆర్ఎస్ పట్టణ, మండల అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్, నామాల సత్యనారాయణ మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులందరికీ ఎలాంటి ఆంక్షలు లేకుండా రూ.2లక్షల వరకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి వేనుముద్దల శ్రీధర్‌రెడ్డి, డాక్టర్ లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, గోనె యువరాజ్, మండల శ్రీనివాస్, కడారి కుమారస్వామి, మచ్చిక నర్సయ్య గౌడ్, రాంప్రసాద్, మోటూరి రవి, అల్లి రవి, సుదర్శన్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, స్వామి, నాగిరెడ్డి ఉన్నారు.

ఖానాపురంలో..

ఖానాపురం: మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. తొలుత తెలంగాణ తల్లి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, పార్టీ మండల అధ్యక్షుడు మహాలక్ష్మీ వెంకటనర్సయ్య మాట్లాడారు. రైతులందరికీ రుణమాఫీ చేసేవరకూ బీఆర్ఎస్ పార్టీ ఆందోళనలు చేస్తూనే ఉంటుందన్నారు. ఎస్సై రఘుపతి ఆధ్వర్యంలో పోలీసులు రాస్తారోకో విరమింపజేశారు. శ్రీనివాస్‌గౌడ్, మూలానా, వల్లెపు శ్రీను, బాబురావు, అశోక్, రాజు, అజహర్, సుమన్, అల్లావుద్దీన్, యాదగిరిరావు, సుధాకర్ పాల్గొన్నారు.

చెన్నారావుపేటలో..

చెన్నారావుపేట : బీఆర్ఎస్ శ్రేణులు మండల కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలతో అభిషేకం చేశారు. రైతు రుణమాఫీ కాకుండా రాబందుల ప్రభుత్వం నడుస్తోందన్నారు. రూ.40వేల కోట్ల రైతు రుణమాఫీ చేస్తామని ఎన్నికల్లో ప్రచారం చేసిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక, రూ.17వేల 900 కోట్లు మాత్రమే రైతు రుణాలుగా చూపి, కేవలం రూ.7500 కోట్లు విడుదల చేసి చేతులు దులుపుకుందన్నారు. షరతులు లేకుండా రూ.2లక్షల వరకు ఏకకాలంలో రుణమాఫీ కోసం రైతులకు అండగా పోరాటాలు చేస్తామన్నారు. బీఆర్ఎస్ కార్పొరేటర్లు మరుపల్ల రవి, సిద్దం రాజు, దిడ్డి కుమారస్వామి, పలువురు మాజీ కార్పొరేటర్లు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

నల్లబెల్లి : నర్సంపేట - మల్లంపల్లి జాతీయ రహదారిపై..

రాయపర్తి : జాతీయ రహదారిపై రాస్తారోకో

వర్ధన్నపేట: ఇల్లందలోని కాకతీయ బ్యాంకు మేనేజర్‌తో మాట్లాడుతున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

లకు ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలని ధర్నా నిర్వహించారు. మాజీ జడ్పీటీసీ పత్తినాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ అనేక రకాల ఆంక్షలతో రైతులకు రుణమాఫీ చేయకుండా ఎగ్గొట్టాలని చూస్తోందన్నారు. సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మాజీ జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు రఫీ, మాజీ సర్పంచ్ అనుముల కుమారస్వామి, నాయకులు యాకయ్య, వెంకటేశ్వర్లు, కందిక విజయ్, సాదు నర్సింగారావు, సాంబయ్య, బోడ మురళినాయక్, రమేశ్, సుదర్శన్ పాల్గొన్నారు.

గిర్నిబావి సెంటర్‌లో..

దుగ్గొండి: మండలంలోని గిర్నిబావి సెంటర్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ నిరసన, ధర్నా నిర్వహించారు. వరంగల్ జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ మాట్లాడారు. రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే రైతు భరోసా పేరుతో ఎకరానికి రూ.15వేల చొప్పున జమ చేయాలన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు సుకినే రాజేశ్వర్‌రావు, ఆరె జైపాల్‌రెడ్డి, పొన్నం మొగిలి, మాజీ ఎంపీపీ కాట్ల కోమల భద్రయ్య, యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్, క్లస్టర్ ఇన్‌చార్జి కంచరకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, మేర్గు రాంబాబు, శంకేషి కమలాకర్, రంగారావు, తోటకూరి రాజు, భూంపెల్లి రజనీకర్‌రెడ్డి, ఓడేటి తిరుపతిరెడ్డి, మోడెం సాగర్, పిండి కుమారస్వామి పాల్గొన్నారు.

నెక్కొండ అంబేద్కర్ సెంటర్‌లో..

నెక్కొండ: మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సొసైటీ చైర్మన్ మారం రాము మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కొర్రీలు పెట్టకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేసిందని తెలిపారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. న్యాయవాది కొమ్ము రమేశ్‌యాదవ్, సొసైటీ మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొనిజేటి భిక్షపతి, మండల నాయకులు లావుడ్య హరికిషన్, మాదాసు రవి, గుంటుక సోమయ్య, దేవనబోయిన వీరభద్రయ్య, తోట సాంబయ్య, శ్రీను, ఈదునూరి యాకయ్య, సురేశ్ పాల్గొన్నారు.

మల్లంపల్లి జాతీయ రహదారిపై..

నల్లబెల్లి: బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని శనిగరం క్రాస్‌రోడ్డులో నర్సంపేట-మల్లంపల్లి 365 జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు డాక్టర్ సారంగపాణి, మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, క్లస్టర్ ఇన్‌చార్జిలు శ్రీనివాస్‌గుప్తా, ఇంగ్లి శివాజీ, పార్టీ మండల ప్రచార కార్యదర్శి గండు శ్రీధర్, ఆకుల సాంబరావు, తక్కళ్లపెల్లి మోహన్‌రావు, సాంబయ్య, పవన్ ఉన్నారు.

వరంగల్‌లో ప్లకార్డులతో ధర్నాలో పాల్గొన్న పార్టీ శ్రేణులు

వరంగల్‌లో నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ప్లకార్డుతో కార్యకర్తలు

నర్సంపేట : ర్యాలీలో నాయకులు, ప్రజాప్రతినిధులు

నెక్కొండ : బీఆర్ఎస్ ధర్నాలో పాల్గొన్న సొసైటీ చైర్మన్ మారం రాము, పార్టీ నాయకులు

చెన్నారావుపేట : మండలకేంద్రంలో ధర్నా చేస్తున్న పార్టీ శ్రేణులు

ఖానాపురం : మండలకేంద్రంలో రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నర్సంపేట రూరల్ : తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

ఫిట్స్‌తో యువకుడి మృతి

కాశీబుగ్గ, ఆగస్టు 22: గ్రేటర్ వరంగల్‌లోని 19వ డివిజన్ వీవర్స్‌కాలనీ చర్చి సమీపంలో ఫిట్స్‌తో ఓ యువకుడు మృతిచెందాడు. 14వ డివిజన్ ఏనుమాముల, సుందరయ్యనగర్‌కు చెందిన గండికోట జంపయ్య (35) కూలి పనిచేస్తున్నాడు. కుటుంబ సమస్యలతో మద్యానికి బానిస కాగా గురువారం ఉదయం వీవర్స్‌కాలనీ రోడ్డు వద్ద మృతదేహమై కనిపించింది. స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. కుటుంబ సభ్యులకు తెలియజేయగా మృతదేహాన్ని తీసుకు వెళ్లారు. మృతుడి కూతురుకు వివాహం కాగా, కుమారుడు ఉన్నట్లు తెలిపారు.

విజయ సంకేతాన్ని చూపుతున్న సభ్యులు

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలి

నర్సంపేట రూరల్, ఆగస్టు 22: మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని జిల్లా సంక్షేమ అధికారి హైమావతి అన్నారు. గురువారం మండలంలోని మాధన్నపేట పంచాయతీ కార్యాలయ ఆవరణలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో 35మంది మహిళలకు స్వయం ఉపాధి శిక్షణ (13రకాల జ్యూట్ బ్యాగుల తయారీ) కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ ప్రతి మహిళ ఆర్థికంగా ఎదిగి, సాధికారత సాధించాలన్నారు. జిల్లా మహిళా సాధికారత కేంద్రం కో ఆర్డినేటర్ పావని, జండర్ స్పెషలిస్ట్ హర్షిత, ట్రైనర్ లక్ష్మి ఉన్నారు.

జూనియర్ డాక్టర్ల సమస్యల పరిష్కారానికి కృషి

వరంగల్ ఎంపీ కడియం కావ్య

వరంగల్ చౌరస్తా, ఆగస్టు 22: కోలకతాలోని ఆర్‌జీకార్ మెడికల్ వైద్యశాలలో ఇటీవల పీజీ వైద్యవిద్యార్థిని అత్యాచారం, హత్య ఘటనపై జూనియర్ డాక్టర్లు చేపట్టిన నిరసన కార్యక్రమం తొమ్మిదో రోజుకు చేరింది. గురువారం ఎంజీఎం దవాఖాన ఆవరణలోని నిరసన శిబిరాన్ని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య సందర్శించి జూనియర్ డాక్టర్లకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా జూనియర్ డాక్టర్లు తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, వైద్యుల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకువచ్చేందుకు కృషి చేయాలని ఎంపీని కోరారు. ఎంపీ స్పందిస్తూ వైద్యుల సమస్యలను పార్లమెంట్‌లో ప్రస్తావించి తగిన న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గురువారం రాష్ట్ర స్థాయి జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ సమావేశంలో జూనియర్ డాక్టర్ల సమస్యలు పరిష్కారమయ్యే వరకు నిరసన కార్యక్రమాలు ఆపబోమని తేల్చిచెప్పారు.

ఎంపీ కడియం కావ్యకు వినతిపత్రం అందజేస్తున్న డాక్టర్లు

వన మహోత్సవాన్ని జయప్రదం చేయాలి

రాయపర్తి, ఆగస్టు 22: వన మహోత్సవాన్ని జయప్రదం చేయాలని డీఎల్‌పీవో వేదవతి పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంతోపాటు మండలంలోని మైలారం, శివరామపురం (ఆర్‌అండ్‌ఆర్ కాలనీ) గ్రామాలను ఎంపీవో కూచన ప్రకాశ్‌తో కలిసి సందర్శించారు. జీపీ ఆఫీసుల్లో రికార్డులు, రిజిస్టర్‌లు, సిబ్బంది, ఉద్యోగుల పనితీరు పరిశీలించారు. కార్యదర్శులు, సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు వల్లె వినోద్‌యాదవ్, పెంచల విజేందర్, వీరేందర్‌నాయక్, బిల్ కలెక్టర్లు కారుపోతుల రాంచంద్రయ్య, గూడెల్లి ఉప్పలయ్య, కుసుమ మహాత్మా పాల్గొన్నారు.

సీఈఓలపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలి

చెన్నారావుపేట, ఆగస్టు 22: మండలంలోని చెన్నారావుపేట, అమినాబాద్ సహకార సంఘాల సీఈఓలపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని వరంగల్ డీసీఓ సంజీవరెడ్డిని లేఖ ద్వారా కోరినట్లు కాట కుమారస్వామి తెలిపారు. సమాచార హక్కు చట్టం ప్రకారం సహకార సంఘాల రికార్డులను తనిఖీ చేసేందుకు దరఖాస్తు ద్వారా అన్ని అనుమతులు తీసుకున్నప్పటికీ సీఈఓలు కాలయాపన చేస్తూ అడ్డుకుంటున్నారని చెప్పారు. రైతులకు రుణాలు